www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

## జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 321 | Rangareddy | Editor : Yela Purushotham | 8,Sunday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## ' మంత్రి సీతక్కకు పోచారం సర్పంచ్ సత్కారం '



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో శనివారం నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్కను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి పోచారం గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో మంత్రి సీతక్క గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమానికి మంత్రి సీతక్క చూపుతున్న ప్రేమాభిమానాలు, ఆదరణ, కార్యదక్షత ఆదర్శనీయమని కొనియాడారు. భవిష్యత్తులో సీతక్క మరింత ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం పోచారం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు పెద్ద మొత్తంలో కేటాయించాలని కోరారు. మంత్రి సీతక్కను సత్కరించిన వారిలో పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, తదితరులున్నారు.

## ఆశీర్వదించండి.. 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- వార్డు అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా ప్రధాన లక్ష్యం
- రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తా
- ' ఉంగరం ' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- 12వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి మాచర్ల అమరేందర్
- 12వ వార్డులో జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 ( నగరనిజం ) : ఐదేళ్ల కాలంలో 12వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి మాచర్ల అమరేందర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 12వ వార్డులో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం 12వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి అమరేందర్ మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 12వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 12వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మున్సిపాలిటీలో 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ నిస్వార్ధంగా సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. 12వ వార్డు ప్రజలంతా తనను ఆదరించాలన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి తనను 12వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు న్యాయం చేయండి

- అధికారులను ఆదేశించిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్.



మహేశ్వరం,ఫిబ్రవరి 07, (నగరనిజం) :వీలైనంత తొందరలో సమస్యను పరిష్కరించి ఆడబిడ్డకు న్యాయం చేయాలని మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండలం సాయి రెడ్డి గూడా గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. పర్వతాల మృతి చెందిన విషయాన్ని కందుకూరు మండల్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సర్పంచ్ తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయానికి తీసుకొచ్చి సమస్యను వివరించారు. స్పందించిన కేఎల్ఆర్ పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యుత్ రెవెన్యూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## తూప్రాన్ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి.

- మెజారిటీ వార్డులు కాంగ్రెస్ ఖాతాలోకి వస్తాయి
- చైర్మన్ పీఠం కచ్చితంగా కాంగ్రెస్‌దే అని ధీమా: రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు పెంట గౌడ్.



మెదక్ బ్యూరో, నగర నిజం:తూప్రాన్ మున్సిపాలిటీలో మెజారిటీ వార్డు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కుతాయని, చైర్మన్ పీఠం కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తుందని రాష్ట్ర సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ శివ్వగోని పెంటాగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రజలకు గణనీయమైన అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. మెయిన్ రోడ్డు విస్తరణను చూపిస్తూ అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు అమలు చేసినట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇండ్లకు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి హామీలు అమలు చేసినట్లు వివరించారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, అవినీతి పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పేందుకు తూప్రాన్ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పెంటాగౌడ్ పేర్కొన్నారు. తాను ఇంచార్జిగా ఉన్న 8, 9 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.

## నా గెలుపు తధ్యం అంటున్న ఇంజం మాలతీ

- ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీచేయుచున్న సిపిఎం పార్టీ బలపరిచిన 6వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఇంజం మాలతీ



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 7,ఈరోజు సాయి ప్రభాత్ నగర్, సింగరేణి కాలనీ 6 వ వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారంలో ఇంజం మాలతీ దూసుకుపోతున్నారు. విద్యావంతురాలు కావటం తో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 6వ డివిజన్ ఇంచార్జ్ నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య.. మాట్లాడుతూ మీ డివిజన్ అభివృద్ధి జరగాలంటే అది కేవలం టిఆర్ఎస్ తోనే సాధ్యమని, స్థానికంగా ఉన్న మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని చెప్పారు. శనివారం విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయటంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. ప్రజలను మరో సారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరో యత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం అని అన్నారు. గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం అని అన్నారు. ఈ సందర్భంగా తనతోపాటు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వున్నం బ్రహ్మయ్య , రూరల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, నెలకొండపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నంబూరీ సత్యనారాయణ, మరియు ఇంటూరి శేఖర్, కాసాని వెంకట గౌడ్ ,పార్టీ కార్యకర్తలు చెన్నయ్య, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## తన గెలుపుకై 27వ వార్డులో విస్తృత క్యాంపెయిన్

- భూక్యా ఫుల్ చంద్ నాయక్



ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 07, ఖమ్మం ఏదులపురం మున్సిపల్ పరిధిలోని 27 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భూక్యా ఫుల్ చంద్ నాయక్ ఎన్నికల ప్రచారం లో విస్తృతంగా ప్రచారం చేస్తూ. జనంతో మమేకమవుతూ అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తున్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తమను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నారు. 27 వ వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని స్పష్టం చేస్తున్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే తాను చిత్తశుద్ధితో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. 27 వ వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను కౌన్సిలర్ బరిలో నిలిచానని.వెల్లడించారు. జనం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందుబాటులో ఉంటాను కావున నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. చేయి గుర్తుకు ఓటేయాలని కోరుత కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు బలంగా విస్తృతంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. 27 వ వార్డులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడట మే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బలంగా పనిచేస్తున్నారు. ప్రతి ఇంటికీ చేరువై.. అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ.. సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్న తమను ఆశీర్వదించాలని కోరారు ఈ ప్రచారలో భాగంగా తనతోపాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొడాలి గోవిందరావు, రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు, అజయ్ తండ సర్పంచ్ తేజ శివాజీ,నెలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, కాంగ్రెస్ నాయకులు కిరణ్, తేజవత్ నరేష్, పొట్ట పింజర రవి, మీసా నాగేశ్వరరావు, నరసయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

## నా గెలుపు తథ్యం అంటున్న బిజెపి అభ్యర్థి బాన్య నాయక్

- విస్తృత ప్రచారంలో దూసుకుపోతున్న బాన్య నాయక్
- ఎన్నికలకు ముందే మ్యానుఫెస్టో అమలు చేస్తున్న బిజెపి అభ్యర్థి



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 7 ఖమ్మం జిల్లా ఎద్దులాపురం మున్సిపాలిటీ 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా బన్య నాయక్ విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు ప్రచారంలో భాగంగా తను మేనిఫెస్టో విడుదల చేసి ఇంటింటా వాటర్ లకు తెలియపరుస్తూ మేనిఫెస్టో విడుదల చేసిన రోజు నుండే పథకాలను అమలు చేస్తూ ఇంటింటా మినరల్ వాటర్ క్యాన్లను సప్లై చేపిస్తూ మరియు పేద విద్యార్థులకు చదువు కోసం పదివేల రూపాయలు అందిస్తానంటూ అంతేగాకుండా ఎవరైనా చనిపోయిన పేద కుటుంబాలు ఉంటే వారికి కూడా ఆర్థిక సాయం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానంటూ విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు తన ఎన్నికల పథకాలుపథకాలు అమలు చేయు విధానాన్ని చూసి ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు తన గెలుపు నూటికి నూరు శాతం గెలిచేది నేనే అంటూ తన ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

## చింతకుంట గ్రామంలో ప్రజా పాట పరిరక్షణలో పాల్గొన్న విద్యుత్ అధికారులు




వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 7 పానుగల్ మండలం ప్రజా బాటలో భాగంగా శనివారం నాడు నిర్వహించిన చింతకుంట గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంలో మండల్ ఏ ఈ లైన్మెన్ గ్రామ సర్పంచి గ్రామ ప్రజలు తో పాటు గ్రామంలో వీధి దీపాలు , ట్రాన్స్ ఫార్మర్లు అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ స్తంభాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ చింతకుంట గ్రామంలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను వీలైనంత త్వరగా ఈ యొక్క సమస్యలను పరిష్కరించాలని ఏ ఈ నీ కోరడం జరిగింది ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏ ఈ చందన్ కుమార్ రెడ్డి , హామీ ఇవ్వడం జరిగింది ఈ ప్రజాపాట కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎ ఎల్ ఎం కుశాల్ మరియు గ్రామ సర్పంచ్ కోట్ల రాములు , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అందర్నీ ఆకట్టుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిత

- **సత్యనారాయణపురం వార్డు మున్సిపల్ ఎన్నికలలో ముందంజలో అనిత ప్రచారం**
- **పలకరింపు లో ఆప్యాయత, అనురాగం తో ముందుకు సాగుతున్న అనిత భారీ మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి**



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి7 ,పాలేరు నియోజకవర్గ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత అందర్నీ ఆకట్టుకుంటుంది. గత వారం రోజులుగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తున్న తీరు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. అమ్మమ్మ నానమ్మ అక్క చెల్లి అంటూ ఓటర్లను పలకరిస్తున్న తీరు తమ కుటుంబ సభ్యులు పలకరిస్తున్నట్టుగా ఓటర్లు భావిస్తున్నారు. చిరునవ్వుతో అనిత పలకరింపు స్థానిక ఓటర్లను ఆకట్టుకుంటూ తమ ఆడపడుచు గా ఆదరిస్తున్నారు. తమ కాలనీకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి అనితకు స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఇందిరమ్మ కాలనీ సత్యనారాయణపురం వంటి ప్రాంతాలలో దళిత బడుగు బలహీన మైనార్టీ ప్రజలు అనిత కు అండగా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. సాయి నగర్ వెంచర్ రాఘవేంద్ర నగర్ గాయత్రీ నగర్ వంటి ఉద్యోగస్తుల ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు ఇచ్చి తమ కాలనీలలోని సమస్యలను పరిష్కరించుకుంటామని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఐక్యతతో అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

- **అభివృద్ధి లక్ష్యంగా**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక బత్తిన అనిత మాట్లాడుతూ సత్యనారాయణపురం వార్డులో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో బస్తీలో రోడ్లన్నింటిని ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. సత్యనారాయణపురం వార్డ్ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ దేవాలయాలకు స్థలాలను కేటాయించి వాటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మహిళలకు రక్షణ కల్పిస్తామని అనిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నిండిన స్థానిక ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అనిత ఓటర్లకు హామీ ఇచ్చారు.

# అన్నం తినే ‘ హస్తం ‘ ను మరువద్దు

- **మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**
- **‘ హస్తం ‘ మన నేస్తం**
- **మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**
- **మహిళా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ధనసరి సీతక్క**
- **ఇబ్రహీంపట్నంలో మహిళా ఆత్మీయ సమ్మేళనం**





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 ( నగరనిజం ) : అన్నం తినే చేతిని మరువద్దని, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర ఫంక్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ సిఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ – బీజేపీ నాయకులు చీకటి ఒప్పందలు కుదుర్చుకుని ముఖ్యమంత్రిపై ప్రభుత్వంపై అబద్ధాలను ప్రచారం చేస్తున్నారన్నారు. అభివృద్ధి మీదనే మా ఆరాటం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉందన్నారు. అప్పుల రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. ఇబ్రహీంపట్నంలో కనీసం ఒక ప్రభుత్వ ఆసుపత్రిని కూడా నిర్మించలేకపోయారని గుర్తు చేశారు. కూని ఆపరేషన్ తో ఆడబిడ్డల ప్రాణాలను బలి తీసుకున్నారని అన్నారు. ప్రజాపాలనలో, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృషితో నేడు ఇబ్రహీంపట్నంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ, అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చి వడ్డీలు ప్రభుత్వం బ్యాంకులకు కడుతుందని గుర్తు చేశారు. మహిళలకు చక్కటి చీరలను అందజేశామని అన్నారు. పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ రాజ్యంలో నెరవేర్చమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రూ. 5 లక్షలతో పాటు మహిళా సంఘాలతో ముందుగానే 2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. కేసీఆర్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన ఘనత మాదేనన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ వారి సౌజన్యంతో

తాండూర్ ఫిబ్రవరి 7::వికారాబాద్ జిల్లా గుజరాత్ మండల్ కొట్టిగా కుర్దు గ్రామంలో ని పాఠశాలలో పిల్లలకు ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్ శరణు బసప్ప మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయడం జీవితంలో చాలా సంతోషాన్ని కలిగిస్తుందని, మానవసేవయే మాధవ సేవనుగా భావిస్తాను అని చెప్పడం జరిగింది. ట్రెజరర్ గౌరీ శంకర్ , జనరల్ సెక్రెటరీ శివకుమార్ మెంబర్ ఎల్ సంగప్ప మరియు సాధురాం హాస్పిటల్ డాక్టర్స్ బృందం, పి ఆర్ ఓ యాదగిరి పాల్గొని 149 మంది విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపుగా 15 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి మేడం గారు, మేడిశెట్టి శంకర్ గారు మరియు ఉపాధ్యాయ బృందం, పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

# పోలీసుల ఆరోగ్యంపై సెమినార్: బాలానగర్ పీఎస్‌లో ‘స్ట్రోక్’ అవగాహన సదస్సు



కూకట్పల్లి ఫిబ్రవరి 07,(నగర నిజం ప్రతినిధి) :నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు ‘స్ట్రోక్ (పక్షవాతం) – నివారణా మార్గాల’ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

- **ఒత్తిడితోనే ముప్పు.. నిపుణుల హెచ్చరిక:**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు.స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ. సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దక్షిణ బద్రీనాథ్ ఆలయంలో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఆధ్వర్యంలో భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం



కూకట్పల్లి ఫిబ్రవరి 07,నగర నిజం (ప్రతినిధి) : మేడ్చల్ సమీపంలోని బండ మైలారం గ్రామం వద్ద ఉన్న దక్షిణ బద్రీనాథ్ ఆలయంలో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఆధ్వర్యంలో భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పన్నెండు జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్ జ్యోతిర్లింగం యొక్క పవిత్ర శకలం, మరియు మా యమునా చాడీని ప్రతిష్టించారు.మహారాజ్ జీ పవిత్ర సందర్శన సందర్భంగా, భక్తులు చార్ ధామ్ యొక్క గొప్పతనం మరియు సోమనాథ్ శివలింగ శకలం యొక్క దైవిక ప్రాముఖ్యత గురించి ప్రవచనాలను విన్నారు. ఈ సోమనాథ్ శివలింగ శకలంలో శివుని దైవిక చైతన్యం, కరుణా శక్తి, మరియు అనుగ్రహం నిరంతరం నెలకొని ఉంటాయని విశ్వసిస్తారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:సురేష్ సెమ్వాల్, అధ్యక్షుడు, ఉత్తరాఖండ్ చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ మరియు ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,డా. బ్రిజేష్ సట్టి, జనరల్ సెక్రటరీ, చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ మరియు ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,ఎం. శ్రీలత శోభనా రెడ్డి, డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి, తెలంగాణ ఆలయ కమిటీ సభ్యులు విక్రమ్, రికేష్ పెట్వాల్, రాజేష్ బడోని, స్మితా బడోని, అనిరుధ్ బడోని, రుద్ర బడోని, అనిల్ సింగ్, అనిల్ బండారి, రోషన్ సింగ్, విజయ్ లసిహ్యాల్ తదితరులు పాల్గొన్నారు.

# దీప, నర్సిములుకు మద్దతుగా ఆర్తి రెడ్డి ప్రచారం..

- **అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ముందుకు...**



తాండూర్ ఫిబ్రవరి 7::వికారాబాద్ జిల్లాతాండూరు పట్టణంలో పురపోరు ఊపందుకుంది.ఓ వైపు భర్త నర్సిములు, బిఆర్ఏస్ చైర్మన్ అభ్యర్థి 10వ వార్డ్ లో తనదైన శై లిలో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.భర్త అడుగుజాడల్లో సతీమణి దీప నర్సింలు కూడా 9వ వార్డ్ లో సొంతవాలే కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ తమ ఇలాకలో ఉన్న సాయిపూర్ 9వ వార్డ్ లో ప్రచారంలో దూసుకుపోతూ.. మరల నాలుగో సారి పట్లోళ్ల నర్సిములు కుటుంబానికే ప్రజలు పట్టంకట్టే విదంగా సాయిపూర్ ప్రజల నుంచి వస్తున్న స్పందనతో తిరుగులేని విదంగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.ప్రచారపర్వంలో భాగంగా, శనివారం 9వ వార్డ్ లో రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి దీప నర్సిములుని గెలిపించాలని ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బి ఆర్ఎస్ అభ్యర్థులు దీపా, నర్సిములు లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో వార్డ్ పెద్దలు, ప్రజలు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ మాత్రమే ఎందుకు కావాలి

- **పుస్తకాన్ని ఆవిష్కరించిన లోక్ సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి**



హైద్రాబాద్ ఫిబ్రవరి 7(నగరనిజం న్యూస్) 140 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి ,భారతదేశాన్ని 60 సంవత్సరాలు పరిపాలించి , ప్రపంచంలో అగ్రరాజ్యంగా మలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన 22 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పోరాటంలో ఎన్నో అవమానాలు భరించి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా 5000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి భారత్ జోడోయాత్ర నిర్వహించిన యువనేత రాహుల్ గాంధీ భారత భావి ప్రధానిగా కావాలని ,ఆయన పై వచ్చే దుష్ప్రచారాన్ని ఖండిస్తూ మంచి పుస్తకం వ్రాసి,దేశవ్యాప్తంగా వేలాది పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తు,విస్తృత ప్రచారం చేస్తున్న పుస్తక రచయిత రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ మిక్కిలి అభినందనీయుడని ,భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ భారతదేశానికి స్వర్ణయుగం సృష్టిస్తారని డాక్టర్ మల్లు రవి ఆశాభావం వ్యక్తంచేస్తు ,ఈ పుస్తక ఆవిష్కరణ తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పాల్గొన్నారు

# నేను రోజూ పాలిచ్చే ఆవును.. కాపాడుకోండి : జగ్గారెడ్డి

- **సంగారెడ్డి మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి..**




సంగా రెడ్డి ఫిబ్రవరి 7 ( నగరనిజం న్యూస్)సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున రూ. 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేస్తా నని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాగ్గా రెడ్డి జగ్గా రెడ్డి తెలిపారు.మునిసిపల్ ఎన్నికలలో భాగంగా శనివారం ప్రచారం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేను ఎమ్మెల్యేగా లేకున్నా మీ పనులు చేయిస్తున్నాను.. ఇక ముందు కూడా చేపిస్తానన్నారు.5500 మందికి గతంలో ఇళ్ల స్థలాలు సర్టిఫికెట్లు ఇచ్చిన.. స్థలాలు లేని వారికి కూడా 80 గజాల చొప్పున ఇప్పిస్తాననిఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనూ మాట్లాడిన నన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పథకాలన్నీ అమలు చేస్తున్నారు15 వేల మంది సంగారెడ్డి పట్టణ ప్రజలతో జగ్గా రెడ్డి ముఖాముఖి సభ నిర్వహించారు.ఈ సందర్భంగాజగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్సులో మహిళలు ప్రయాణం చేస్తున్నారు60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది మహిళలు ఎక్కితే గొడవలు కావా..?అని ప్రశ్నించారు.ప్రతిపక్షాలు దీన్ని కావాలని రాద్ధాంతం చేస్తున్నాయి.ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్ళ ఎక్కువగా ఉన్నట్టు ఉంది.ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా మెల్లమెల్లగా అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాంసంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండిగెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డు ల్లో సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని పనులు చేయిస్తా ని హామీ ఇచ్చారు.ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తాజగ్గారెడ్డి మాటంటే మాటేసంగారెడ్డిలో అన్ని వార్డులు గెలిస్తే 300 కోట్లు తీసుకువస్తా2013లో 5500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చానుకానీ పదేళ్లు దీ=ా ప్రభుత్వం పొజిషన్ ఇవ్వలేదు నేను ఇప్పుడు ఎమ్మెల్యేగా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది 5500 మందితో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పుస్తాఎమ్మెల్యేగా లేకున్నా సంగారెడ్డి ప్రజలకు పనులు చేపిస్తానా భార్య నిర్మలా సంగారెడ్డిలో పర్యటిస్తుందినిర్మల సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందినేను తెలంగాణ మొత్తం తిరుగుతామీకు రోజు పాలిచ్చే ఆవు కావాలా..? ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా..? మీరే తేల్చుకోండిఅప్పుడప్పుడు ఆవుకు మేత దొరక్కపోతే పాలివ్వదు.నేను కూడా అంతే నా దగ్గర మేత లేకపోతే పాలు ఇవ్వను ఈ మున్సిపల్ ఎన్నికలు అత్త కోడళ్ల తీరు ఉందితాళం అత్తకి ఇచ్చి కోడలిని వంట చేయమంటే ఎలా చేస్తుందిసంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో వేరే పార్టీ అభ్యర్థులను గెలిపించి నన్ను పనులు చేయమంటే ఎలా చేస్తానేను సదాశివపేటలో మహిళకు లక్ష రూపాయలు సహాయం చేస్తే నాపై ఎన్నికల కమిషన్ కి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారునేను రోజు పాలిచ్చే అవును కాబట్టి అలానే చేస్తా నన్నారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దాస్ శైలజ డిమాండ్.**



హైద్రాబాద్ ఫిబ్రవరి 7 (నగరనిజం న్యూస్) : కేంద్ర స్థాయిలో ఓబీసీ సంక్షేమాన్ని చూసేందుకు బీసీ ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దాస్ శైలజ డిమాండ్ చేశారు. శనివారం మీడియా సమావేశం లో దేశంలో బీసీలు 56 శాతం ఉన్నారని, వారి ఆలనా పాలన చూసే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎసీ మైనార్టీ, మహిళలు వంటి వారికి మంత్రిత్వశాఖలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. వెంటనే బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేకపోవడం బాధకరమని ఆయన వివరించారు. బిసిలకు ఉపాధి, విద్యలో 27 శాతం అమలు చేస్తున్నారని, జాతీయ బిసి కమీషన్ కార్పోరేషన్లు కూడా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత 15 సంవత్సరాల క్రితం బిసి పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పాటు చేశారని, బిసి రిజర్వేషన్లు, ఇతర సమస్యలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం బిసి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడం అత్యవసరమని శైలజ తెలిపారు.ఈకార్యక్రమం లో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు రామంజనేలు, రాజేందర్, నికిల్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళారీ దోపిడి పాలక వర్గాల పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, తెరాస, పార్టీలను ఈ ఎన్నికలో తరిమి కొట్టండి

- ప్రజాస్వామ్య, ప్రగతిశీల అభ్యుదయ విప్లవ సంస్థలు ను ఎన్న కొండి
- సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ పిలుపు



సూర్యాపేట ఫిబ్రవరి 7 (నగరనిజం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నగరపాలక సంస్థలకు జరుగుతున్న ఎన్నికలో బీజేపీ, కాంగ్రెస్,తెరాస,తదితర పార్టీలను బహిష్కరించి వాటి స్థానంలో అభ్యుదయ,ప్రగతి శిలా,పార్టీలను ,సంస్థలను ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,బీజేపీ, కాంగ్రెస్,తెరాస, వైసీపీ,టీడీపీ,అందరూ దొంగలే నాని అన్నారు, ఈ పార్టీల ప్రతినిధులు ముఖ్య మంత్రులు,మంత్రులు,బీజేపీ కి కీలుబొమ్మలని,బీజేపీ పార్టీ,ప్రపంచ బ్యాంక్,విదేశీ సామ్రాజ్య వాద కార్పొరేట్ సంస్థల ఏజెంట్ అని వీరందరూ ,ప్రజా, దేశ, వెతురేకులని మండి పడ్డారు రాజ్యాంగంలో రాసుకున్న మౌళిక హక్కులైన కుడు గూడు విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించలేని ప్రభుత్వలు , ప్రజా లకు ఏమి చేసింది లేక ,పైగా తమ స్వార్థం కోసం కులం,మతం,మందిరం,అంటూ ప్రజలను విడదీసి రాజకీయాలు చేస్తున్నారు,దంకరణ్యం నుండి,మద్యబరతం నుండి ఆదివాసీ ప్రజలను,మావోయిస్టు పేర్లతో వేలాది మందిని చంపూ తూ అడివిలో ఉన్న అపారమైన ఖనిజ,నిధి,నిక్షాలను, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ,ఆదివాసీలను అడవుల నుండి తరిమేసి,వారిని కంది శికులుగా మార్చి వేశారన్నారు ప్రజా హక్కులను,ప్రజలను గౌరవించని బీజేపీ,తీం లాంటి బ్రాహ్మణీయ మనువాద,రాజకీయాలను తరిమి కొట్టాలని , ఈ సందర్భంగా అభ్యుదయ,విప్లవ, అంబేద్కర్ వాదులు, ప్రగతిశీలూరు మేధావులు ఒక్కతాటిపై కల్సి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ నేల 12 తేదీన మోడీ ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను 4 లేబర్ కోడ్స్ లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చెయ్యాలని ప్రజలకు పిలుపు నిచ్చారు

# అడివి ఆదివాసీ బిడ్డలను చంపి వారి రక్తపుటేరుల మధ్య నడుస్తున్న అమిత్ షా

- సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లె పల్లి ప్రభాకర్.



సిద్దిపేట ఫిబ్రవరి 7 (నగరనిజం న్యూస్): మధ్య భారతం,తో పాటు ,దండకారణ్యం 70 సంవత్సరం ల నుంచి నక్సల్బరీ యుద్యమ స్పూర్తితో దేశ వ్యాప్తంగా విప్లవ వసంత మేఘా గర్జన ఊపు అందుకొని దేశంలో, రాష్ట్ర లలో లక్షలాది గ్రామాలు, దోపిడి, దళారీ,భూస్వాముల గడిల బంధి కణాలనుండి విముక్తి కోసం,భూమి,భుక్తి,విముక్తి, జెల్,జంగల్, జెమిన్,విప్లవ పోరాటాలతో లక్షల గ్రామాలు విముక్తి కావడం జరిగింది , ఈ పోరాటాలతో ప్రభుత్వ భూమి చట్టం( సీలింగ్ యాక్ట్),లాంటి భూమి హక్కులు,వెట్టి చాకిరి,లాంటి దురాచారాలను ప్రజలు రద్దు చేసుకున్నారు, ప్రజా హక్కుల కోసం వేల మంది ప్రాణత్యాగాలతో నిర్మించినా విప్లవ ఉద్యమాలను ,కేవలం కొంత మంది బడా పెట్టుబడి దారులు, టాటా,బిర్లా, అంబానీ, అదానీ,జిందాల్,ఎస్సార్,లాంటి స్వదేశీ సౌభాగ్యులకోసం అడివి సహజ వాణిజ్యం కోసం అడివి బిడ్డలను మావోయిస్టు పేర్లతో వేలాది మంది అడివి బిడ్డలను పొట్టన పెట్టుకున్నావు, సొంత దేశ ఆదివాసీ బిడ్డలపై విమానాలతో,అత్యున్నత ఆయుధాలతో యుద్ధం చేసి చంపి,అడివి బిడ్డలను కంది శికులుగా మార్చి వేశారు, ఇప్పుడు కార్పొరేట్ కంపెనీల కోసం రెడ్ కార్పొరేట్ వెయ్యడం కోసం , చెట్టిస్గడ్,ఒరిస్సా,తెలంగాణ, మహారస్ట ,దండకారణ్యం నీవు చంపిన ఆదివాసీల రక్తపు ఎరుల మధ్య అడివి సహజ సంపదకు దోపిడీకి బయలు దెరువు, నీ లాంటి దుర్మార్గులను ( బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని గడ గడ లభించినా బిర్సా ముండా వారసులు , నివు, బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ ప్రజలకు జవాబు చెప్పి తీరాల్సి ఉంటుంది లేని పక్షంలో చరిత్ర క్షేమించదని పేర్కొన్నారు.

# ఘనంగా తెలంగాణ దండోరా 5వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

- మాత రమాబాయి 128వ జయంతి వేడుకలు
- తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- దొమ్మాటి శివకుమార్ మాదిగ



నగర నిజం, సికింద్రాబాద్, ఫిబ్రవరి 07:గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ దండోరా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాదిగ అన్నారు. శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గం లాలగూడాలో మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి మరియు తెలంగాణ దండోరా 5వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాదిగ హాజరయ్యారు. వేడుకల సందర్భంగా బస్తీలోని వృద్ధులను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా దొమ్మాటి శివకుమార్ మాదిగ మాట్లాడుతూ... తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. దళితులపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ దండోరా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్, తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, కార్యదర్శి శ్రీహరి, కార్యవర్గ సభ్యులు లింగంపల్లి వెంకటేష్, వీరేష్, భువనగిరి రాములు, రాజయ్య, లక్ష్మీనారాయణ, సంతోష్, లక్ష్మమ్మ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గం లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



కోరుట్ల ఫిబ్రవరి 07 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం లో శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతుందని ధీమా వక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కోరుట్ల పట్టణ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు.

# కె.జి.ఆర్.సి.ఇ.టి లో డి.టి.ఎస్.డి ఇడియాథాన్--2026 ఘన విజయం



మోయినాబాద్,ఫిబ్రవరి 8 (నగర నిజం): కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కె.జి.ఆర్.సి.ఇ.టి)లో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సి.ఐ.ఎస్.టి) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 7 తేదీల్లో డి.టి.ఎస్.డి ఇడియాథాన్--2026 విజయవంతంగా నిర్వహించబడింది. డిజైన్ ఆలోచన మరియు స్థిరమైన అభివృద్ధి కోర్సులో భాగంగా మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులు గ్రామీణ సమస్యలకు వినూత్న ప్రోటోటైప్ నమూనాలను ప్రదర్శించారు. ఈ ఇడియాథాన్ 140 విద్యార్థి బృందాలు పాల్గొన్నారు. ఫిన్కో ల్యాబ్ నండి పారిశ్రామికవేత్తలు ఎస్. కృష్ణ కాంత్ విష్ణుభట్ల, స్వాతి భగవతుల , రాజీవ్ లాల్ , ఇ.డబ్ల్యు.బి ఇండియా డైరెక్టర్ మరియు సిద్ధత్వ ఫౌండేషన్ నుండి శ్రవణ్ జ్యూరీగా వ్యవహరించారు. వారు ఆవిష్కరణలను ప్రశంసించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరు బృందాలకు నగదు బహుమతులు అందించారు. డా. రోహిత్ కందకట్ల, డైరెక్టర్ కె.జి.ఆర్.సి.ఇ.టి, డా. సాయి సత్యనారాయణ, ప్రిన్సిపల్ కార్యక్రమాన్ని సందర్శించగా, సి.ఐ.ఎస్.టి హెడ్ డా. పి. సంయుక్త గారి నాయకత్వంలో ని సి.ఐ.ఎస్.టి ఫ్యాకల్టీ టీమ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది.

# ఆశీర్వదించండి.. ఐదేండ్లు అండగా ఉంటా

- ఒక్కసారి అవకాశం కల్పించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా
- గెలిపిస్తే.. వార్డులో వాటర్ ట్యాంక్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా
- నిరుపేద కుటుంబాల ఆడపడుచు వివాహాలకు రూ.10 వేలు కానుకగా ఇస్తా
- ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తా
- 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జెర్కోని మమత - రాజు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 ( నగరనిజం ) : ఆదరించి.. ఆశీర్వదిస్తే ఐదేండ్లు అండగా ఉంటారని 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జెర్కోనీ మమత – రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 5వ వార్డులో అభ్యర్థి మమత – రాజు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ... మున్సిపాలిటీ 5వ వార్డులోని ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మొదటి పని వార్డులో వాటర్ ట్యాంక్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డులోని ప్రజలకు అండగా నిలబడి, నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. వార్డులో నిరుపేద ఆడపిల్లల వివాహాలకు రూ.10 వేలు కానుకగా ఇస్తానన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. వార్డు ప్రజల సమస్యలు, నా సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 11న జరగనున్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు.. ప్రజాసేవ చేయాలనే తపనతోనే ఈ ఎన్నికల బరిలోకి వచ్చాను అని ఆమె అన్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వార్డులోని పెద్దలు, యువకులు, మహిళలు ఇచ్చే సలహాలు, సూచనలను గౌరవిస్తూ, అందరి సహకారంతో వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. నిండు మనస్సుతో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని జెర్కోని మమత – రాజు కోరారు.

## తూప్రాన్ మున్సిపల్‌లో హరీష్ రావు కార్నర్ మీటింగ్ -- బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు

- బీఆర్ఎస్ హయాంలోనే తూప్రాన్ అభివృద్ధి జరిగిందని వ్యాఖ్యలు -- పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

మెదక్ బ్యూరో : నగర నిజం:తూప్రాన్ : రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి హరీష్ రావు కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో ఆయన పర్యటించారు.అల్లాపూర్ నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులతో ప్రచార రథంపై బయలుదేరిన హరీష్ రావుకు పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఘన స్వాగతం పలికారు. పోతురాజుపల్లి మీదుగా పెట్రోల్ బంక్ నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీగా చేరుకుని, మొదటివాడ బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి, రోడ్ల విస్తరణ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వెజ్ మార్కెట్, డ్రైనేజీ పనులు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. ఒకప్పుడు తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచినీళ్లు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తూప్రాన్ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలోనే తూప్రాన్ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీరితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు, సర్పంచులు టీఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం

- విజయవంతమైన ప్రజా పాలన- ప్రగతి బాట బహిరంగ సభ
- బహిరంగ సభలో పాల్గొన్న స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు
- హాజరైన అశేష జనం
- జిల్లాకు గోదావరి నీటిని తీసుకొస్తా
- ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 నగర నిజం :జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తామని రాష్ట ముఖ్య మంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి తెలిపారు.శనివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని నారాయణపూర్ లో " ప్రజా పాలన– ప్రగతి బాట" బహిరంగ సభకు హాజరు అయ్యి ప్రజలను ఉద్దేశించి ముఖ్య మంత్రి మాట్లాడుతూ...జిల్లాకు నీటి సౌకర్యాన్ని కల్పించే అవసరం ఉందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కోట్ల రూపాయలతో జిల్లాకు గోదావరి నీటిని ఖచ్చితంగా తీసుకువస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కాగ్నా నది ప్రాజెక్ట్ నిర్మాణం గావించి తాండూర్ ప్రాంత ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తానని తెలిపారు. ఎన్ని కోట్ల నిధులు కావాలంటే అన్ని నిధులను వెచ్చించి అయిన రోడ్ల నిర్మాణాల పనులను చేపడతామన్నారు. మూసి ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం ముందుకు వస్తె దాన్ని అడ్డుకునేందుకు కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని ముఖ్య మంత్రి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా 70 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇండ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వారికి ఆత్మ గౌరాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వేల కుటుంబాలకు రేషన్ కార్డులను ఇచ్చి అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 6650 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి 567.69 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, సాంకేతిక, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బియ్యని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అందరించి..ఆశీర్వదించండి..

- ఏడవ వార్డ్ లో విశ్రుతంగా ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- ప్రచారంలో దూకుడు పెంచిన 7వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి ఇర్షాద్..



తాండూర్::వికారాబాద్ జిల్లా తాండూర్మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోరాదని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ ఏడవ వార్డ్ పరిధిలో గల దర్గా మజీద్, నూర్ ఉలూమ్ మదర్సా మజీద్ లలో బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సిములు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రాజుగౌడ్ తో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి ఇర్షాద్ కి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు..కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఇంకో సారి మోసపోరాదని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ని వప్రజలకు వివరించారు. పట్లోళ్ల నర్సిము లు చైర్మెన్ అయితే.. తాండూరు పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు వేగంగా వెళు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఇర్షాద్, 18వ వార్డు సంజీవరావు, బీఆర్ఎస్ నాయకులు, వార్డ్ కి చెందిన ప్రజలు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11న ప్రైవేటు -ప్రభుత్వ విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులకు ఆదేశాలు




వనపర్తి జిల్లా : నగర నిజం ఫిబ్రవరి 7 వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికల దృష్ట్యా, పోలింగ్ రోజున ఫిబ్రవరి 11 నాడు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11 తేదీన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఈ స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు జరగనున్న వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ సెలవు వర్తిస్తుందన్నారు. పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు (పాఠశాలలు మరియు కళాశాలలు) సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎటువంటి ఆటంకం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఆశతో కాదు.. ఆశయంతో వస్తున్నా ఆశీర్వదించండి

- మీరు నన్ను గెలిపిస్తే.. 25వ వార్డును అన్ని విధాలా ఆదర్శంగా తీర్చిదిద్దుతా..
- "చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి
- 25వ వార్డు కాంగ్రేస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి
- రొయ్యల మధుబాల భీమ్ శంకర్...లి



తాండూర్ ఫిబ్రవరి 7::మీ బిడ్డగా వస్తున్న ఆదరించి.. ఆశీర్వదిస్తే మీ సేవకుడిగా పనిచేస్తానని తాండూర్ మునిసిపాలిటీ 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రొయ్యల మధుబాల భీమశంకర్ అన్నారు.తాండూర్ మున్సిపాలిటీ 25వ వార్డులో ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 25వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.25వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డులో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గల్లీలో నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మున్సిపాలిటీలో 25వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.వార్డు ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. అర్హులకు ఫించన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. 25వ వార్డు ప్రజలంతా తనను ఆదరించాలన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకు వేసి తనను 25వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను రొయ్యల మధుబాల భీమశంకర్ కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ

- మహోత్సవంపట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ కమిటీ చైర్మన్ -- గోవింద నామ స్మరణతో మార్మోగిన ఆలయం












వలిగొండ ఫిబ్రవరి 7( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.సన్నాయి వాయిద్యాలు, మంగళవాద్యాలు, పండితుల ఆశీర్వచనాలతో ఆలయం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామి కల్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులువాకిటిఅనంత రెడ్డి, శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. వీరికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. విగ్రహ దాత సామ బాల్ రెడ్డి సహా అనేక మంది ప్రముఖులు, గ్రామ ప్రజలు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగగా, వేలాది భక్తులు కల్యాణాన్ని తిలకించారు.భక్తులకు అన్నదానం, పులిహోర ప్రసాదం గ్రామ యువకులు, భక్తులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి, ధర్మకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



28, 7వ వార్డులలో విస్తృత ప్రచారంచేతి గుర్తుకు ఓటేసి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో బాగుంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని 28వ వార్డు అభ్యర్థి మేడి విజయ భాస్కర్, 7వ వార్డు అభ్యర్థి బాతుల నాగరాజుకు మద్దతుగా ప్రచారం చేశారు.ఆయా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ చేతికి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఎమ్మెల్యేగా పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. 28వ, 7వ వార్డులకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. అభివృద్ధిని చేసే అధికార పార్టీకి చేతి గుర్తుకు మరవకుండా ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు.

# మరణించిన టీ జీ ఎస్ ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి రూ, 1 కోటి , బీమా చెక్కు అందజేత



తెలంగాణ హైదరాబాద్: నగర నిజం ఫిబ్రవరి 7 టీజీఎస్ఆర్టీసీకి చెందిన డ్రైవర్ దుర్గం రాఘవేంద్ర గౌడ్ (49), శనివారం నాడు కుటుంబానికి కోటి రూపాయలు చెక్కును అందజేసిన వనపర్తి జిల్లా గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన వారు, 09.11.2024 న జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. గంగాపూర్ (కర్ణాటక)లోని దత్తాత్రేయ స్వామి దేవాలయానికి స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సంఘటనా స్థలంలోనే ఆయన మృతి చెందారు.రాఘవేంద్ర గౌడ్ గారు 2004 సంవత్సరం నుండి మా శాఖకు విలువైన ఖాతాదారుగా కొనసాగుతున్నారు. వనపర్తి డిపోలో సుమారు 10 సంవత్సరాలు పనిచేసిన సమయంలో మా జీత ఖాతా శాలరీ ఎకౌంటు ప్రయోజనాల గురించి తెలుసుకుని, తన సేవింగ్స్ ఖాతాను యు ఎస్ ఎస్ ఏ ఖాతాగా మార్చుకున్నారు. అనంతరం ఆయనను ఉప్పల్ డిపోకు బదిలీ చేశారు.ఆయన యు ఎస్ ఎస్ ఏ ఖాతా నిర్వహిస్తున్నందున రూ.1 కోటి బీమా రక్షణకు అర్హత పొందారు. బీమా క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి, రూ.1 కోటి మొత్తాన్ని 27.01.2026 న నామినీ ఖాతాలో జమ చేశారు. అనంతరం, రూ.1 కోటి చెక్కును నామినీ శ్రీమతి ఆర్. శోభా రాణి గారికి హైదరాబాద్లోని బస్ భవన్లో అధికారికంగా అందజేశారు. పాల్గొన్నవారు ఈ డి శ్రీ అమరేశ్ ప్రసాద్ , సి జి ఎం రవీంద్రబాబు , టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి నాగిరెడ్డి , ఐపీఎస్ మరియు ఆర్ హెచ్ మహబూబ్నగర్ సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టండి..

- రాజీవ్, ఇందిరమ్మ కాలనీలను మోడల్గా మారుస్తాం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



రాండూర్ ఫిబ్రవరి 7::తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తాండూరు పట్టణ శివారు వార్డు నెంబర్ 8లోని ఇందిరమ్మ, రాజీవ్ స్వగృహ కల్ప కాలనీలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తలారీ సాయప్పకు మద్దతుగా ప్రచారం చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్, ఇందిరమ్మ కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఎన్నికల తరువాత వార్డులో అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. రెండు కాలనీలను మోడల్ కాలనీగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. కాలనీలో వేధిస్తున్న మురుగు సమస్యకు, రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. వార్డు కౌన్సిలర్గా తలారి సాయప్పను గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి సేవలను అందిస్తారని తెలిపారు. 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి హస్తానికి పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రవూఫ్, ముజీబ్ ఖాన్, నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ మద్దతు

అడ్డగుట్ట, 7, ఫిబ్రవరి (నగర నిజం) :అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని ప్రాంతాలను లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కలపవద్దని డిమాండ్ చేస్తూ అడ్డగుట్ట అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆదివారం ఉదయం 9 గంటలలోపు అడ్డగుట్ట కార్పొరేటర్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. అక్కడి నుంచి సమూహంగా బయలుదేరి శాంతి ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిర్ణయాన్ని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ప్రకటించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అన్ని రంగాల కార్మికుల హక్కుల కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



సరూర్ నగర్, 07, ఫిబ్రవరి (నగర నిజం) :సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో మున్సిపల్ కార్మికులను కలుసుకుని ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సరూర్ నగర్ సర్కిల్ నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్ అనుకూల నిర్ణయాలతో కార్మికులను నిరాయుధులను చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. భారత కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలలోని ఇరవై తొమ్మిది చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా జరిగిన ఉద్యమాల వల్ల ఇప్పటివరకు వాటి అమలు నిలిచిందని తెలిపారు. తాజాగా శ్రమ శక్తి నీతి 2025 పేరుతో లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం ప్రమాదకరమని అన్నారు. ఈ విధానంలో ప్రజాస్వామ్య సంప్రదింపులను పక్కన పెట్టడం, యూనియన్ నమోదు కష్టతరం చేయడం, సమ్మె హక్కును అణచివేయడం, లేబర్ అధికారుల తనిఖీ వ్యవస్థను రద్దు చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని స్థానంలో పన్నెండు గంటల పని విధానాన్ని అమలు చేయడం కార్మికుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. ఉత్పత్తిలో కార్మికుల వాటా వేతన రూపంలో గణనీయంగా తగ్గిపోయిందని పేర్కొంటూ, అదే సమయంలో యజమానుల లాభాలు విపరీతంగా పెరిగాయని వివరించారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నా కార్మికుల ఆదాయాలు పెంచే చర్యలు లేకపోవడం వల్ల జీవనభారం అధికమవుతోందన్నారు. రోజుకు కేవలం నూట డెబ్బై ఆరు రూపాయల వేతనం సరిపోతుందన్న విధానం కార్మికుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మహిళా కార్మికుల భద్రతను కూడా ఈ విధానాలు ప్రమాదంలోకి నెట్టుతున్నాయని హెచ్చరించారు. ఈ పరిస్థితులన్నింటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం గోపి నాయక్ సహా పలువురు పాల్గొన్నారు.

# నేడు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు



గౌరెల్లి గుట్ట, 07, ఫిబ్రవరి (నగర నిజం) : స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. నేడు ఉదయం 8.00 గంటలకు స్వామివారి అభిషేకం, సుదర్శన హోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి. ఈ సందర్భంగా సమస్త గ్రామ ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేసింది. దేవాలయ కమిటీనెల్లూరి రాజు -- చైర్మన్చెంచాల శ్రీనివాస్ - వైస్ చైర్మన్నిరుడు రాజు - డైరెక్టర్గ్యార దివ్య దాస్ - డైరెక్టర్చెట్టిగారి రాజేష్ - డైరెక్టర్ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.